ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
శనివారం | 13 జూన్ , 2026 | పేజీలు : 05

## మిర్యాలగూడలో వేగంగా సాగుతున్న నక్షా సర్వే



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నక్షా సర్వే ప్రక్రియను మున్సిపల్, ల్యాండ్ రికార్డ్స్ శాఖల సిబ్బంది సమన్వయంతో ఐదు ప్రత్యేక టీములుగా ఏర్పడి వార్డులలో అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నారని మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ నర్రా శ్రీజారెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో పర్యటించిన కమిషనర్ అక్కడ ఇండ్ల వద్ద సాగుతున్న సర్వే నడుస్తున్న తీరును ఆమె పర్యవేక్షించారు. లీడ్ వాక్యాల ద్వారా సర్వే పురోగతిని వివరిస్తూ ఆస్తుల డిజిటలైజేషన్‌లో భాగంగా రికార్డుల నమోదును వేగవంతం చేయాలన్నారు. వచ్చే జూలై మాసాంతానికి పట్టణంలోని అన్ని వార్డులలో నక్షా సర్వే పనులను వంద శాతం పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. సాంకేతిక లోపాలు లేకుండా మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయడానికి క్షేత్రస్థాయి సిబ్బందికి పలు మార్గదర్శకాలను జారీ చేశారు. ప్రజలు తమ ఆస్తి వివరాలను నిస్సంకోచంగా అధికారులకు సమర్పించి డిజిటల్ రికార్డుల తయారీకి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్‌తో పాటు రెవిన్యూ విభాగం అధికారిణి జి. జ్ఞానేశ్వరి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ రంగం కుదేల్...

### భూముల మార్కెట్ విలువ పెంపుతో : 30 శాతానికి పడిపోయిన రిజిస్ట్రేషన్లు

### వెలవెలబోతున్న కార్యాలయాలు



**ప్రజాపక్షం/సూర్యాపేట :** సూర్యాపేట జిల్లాలో సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్ నియోజక వర్గ కేంద్రాల్లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉండగా మొత్తం మే నెల వరకు చూస్తే అధికారులు తెలిపిన వివరాల ప్రకారం స్థిరాస్థి రిజిస్ట్రేషన్లు 200లకుపైగా రిజిస్ట్రేషన్లు అయ్యేవి. వీటిలో సూర్యాపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో 80 నుండి 100కు పైగా రిజిస్ట్రేషన్లు అవుతుండగా కోదాడ, హుజూర్‌నగర్ సబ్ రిజిస్ట్రార్ల పరిధిలో 40 నుండి 60 వరకు రిజిస్ట్రేషన్లు అయ్యేవి. నేడు ఆ పరిస్థితి లేకుండా పోయింది. భూముల విలువలు పెంచుతూ రిజిస్ట్రేషన్ విలువ అమాంతం పెరిగాయి. సూర్యాపేట జిల్లాలో వ్యవసాయ, వ్యవసాయేతర భూముల విలువ 25 శాతం నుండి 100 శాతం వరకు పెరిగాయి. మార్కెట్ ధరలకు ప్రభుత్వ ధరలకు మధ్య ఉన్న అంతర్యాన్ని తగ్గించడానికి ఈ సవరణ చేసినట్లు ప్రభుత్వం చెబుతుంది. భూముల ధరల పెంపు ప్రాంతాల యొక్క అభివృద్ధి డిమాండ్‌ను బట్టి 25, 50, 75, 100 శాతం మార్కెట్ విలువలను పెంచడం జరిగింది. కొన్ని ప్రధాన కమర్షయల్ ప్రాంతాలు, హైవేలకు ఆనుకున్న ఉన్న భూములకు గరిష్టంగా 100 శాతం వరకు విలువ పెంచింది. కొత్త విలువల ఆధారంగా రిజిస్ట్రేషన్, స్టాంప్ డ్యూటీ పట్టణ ప్రాంతాల్లో 6 శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 7.5 శాతం వరకు వసూలు చేస్తున్నారు. ఇందులో స్టాంప్ డ్యూటీ 5.5 శాతం, బదిలీ సుంకం 1.5, రిజిస్ట్రేషన్ ఫీజు 0.5 శాతం ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో 50 నుంచి 100 శాతం, కోదాడ, హుజూర్‌నగర్, తుంగతుర్తి ప్రాంతాల్లో 25 నుండి 75 శాతం వరకు భూముల విలువలు పెరిగాయి.

రియల్ దందా సంక్షోభంలో ఉన్నప్పుడు ప్రభుత్వం భూముల విలువ పెంచుతూ తీసుకున్న నిర్ణయంతో ఈ రంగం మరింత కుదులైంది. 30 శాతానికి రిజిస్ట్రేషన్లు పడిపోయాయి. దీంతో ప్రభుత్వ ఖజానాకు గండి పడింది. నిత్యం కలకలలాడే రిజిస్ట్రేషన్ కార్యాలయాలు జనంలేక వెలవెలబోతున్నాయి. రిజిస్ట్రేషన్ల రద్దీని బట్టి అధికారులు గతంలో చెమటోడ్చగా నేడు ఆ పరిస్థితి లేకపోవడంతో రిజిస్ట్రేషన్ల కోసం ఎవరూ వస్తారోనని ఎదురూ చూస్తూ కూర్చుంటున్నారు. సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్, తిరుమలగిరి, నేరేడుచర్ల మున్సిపాలిటిల పరిధిలో రియల్ ఎస్టేట్ వ్యాపారం కాస్తోకూస్తో సాగుతుంది. వ్యవసాయ భూములు క్రయవిక్రయాలు పూర్తిగా నిలిచిపోయాయి. పట్టణ ప్రాంతాల్లో భూముల ధరలు ఉన్నా అమ్మేందుకు సిద్ధంగా ఉన్నా కొనేందుకు గత రెండున్నర సంవత్సరాల నుండి ఏవరూ ముందుకు రాని పరిస్థితులు నెలకొనగా గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ భూముల ధరలు ఎకరాకు రూ.25 లక్షల నుండి రూ.కోటి వరకు (జాతీయ రహదారుల పక్కన) ఉన్నా నేడు ఆ పరిస్థితులు కనబడడం లేదు. భూములను కొనేందుకు పెట్టుబడిదారులు ఏవరూ కూడా ముందుకు రావడంలేదు. కొనుగోలు చేసిన భూములను అమ్మకానికి పెట్టినా ఫలితం లేదని తలలు పట్టుకుంటున్నారు. రియల్ దందాలో రెండు చేతులా సంపాదించుకోవచ్చని కోట్లాది రూపాయలు అప్పు చేసి వెంచర్లు చేసిన రియాల్టర్లు అప్పుల ఊబిలో కూరుకుపోయారు. రుణదాతల ఒత్తిడి పెరగడంతో చేసిన అప్పును తీర్చే దారిలేక అనారోగ్యాల బారిన పడి ఆసుపత్రుల్లో చికిత్సలు పొందుతున్న వారూ లేకపోలేదు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో రియల్ వ్యాపారి అప్పులు తీర్చలేని పరిస్థితుల్లో గుండెపోటుకు లోనై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కోదాడ పట్టణానికి చెందిన మరో రియల్ వ్యాపారి అందినకాడికి అప్పులు చేసి నేను ఇప్పుడు డబ్బులు తిరిగి ఇవ్వలేనంటూ రుణదాతలకు లీగల్ నోటీసులు పంపడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. అప్పులు ఇచ్చిన వారంతా అతని ఇంటి ముందు టెంట్ వేసుకొని నిరసన తెలిపిన ఫలితం శూన్యం.

**రియల్ ఎస్టేట్ రంగం ఒక్క సారిగా కుదేలైంది. ప్రభుత్వం భూముల విలువ పెంపుతో 30 శాతానికి రిజిస్ట్రేషన్లు పడిపోయాయి. నిత్యం రద్దీగా కనిపించే జిల్లాలోని రిజిస్ట్రేషన్ కార్యాలయాలు రిజిస్ట్రేషన్లు చేయించుకునేందుకు ఎవరూ రాకపోవడంతో వెలవెల బోతున్నాయి.**

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి




**ప్రజాపక్షం/చండూరు:** పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు , కమిషనర్ మల్లేశం అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పారిశుద్ధ్య సిబ్బందికి సబ్బులు , బెల్లం , కొబ్బరి నూనెను అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ కోడి శ్రీనివాసులు , కమీషనర్ మల్లేశం మాట్లాడుతూ పారిశుద్ధ్య సిబ్బంది సేవలు సమాజానికి ఎంతో విలువైనవని , వారి శ్రమ వల్లనే ప్రజలు ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవిస్తున్నారని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు , కోఆప్షన్ మెంబర్లు , మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



## పేదలకు అండ సీఎం సహాయ నిధి

**ప్రజా పక్షం/నకిరేకల్ :** అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందని ప్రభుత్వ విప్,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.పట్టణంలోని పన్నాలగూడెం క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని లబ్ధిదారులకు రూ.45.25 లక్షల విలువైన 138 సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య చికిత్స కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ ప్రభుత్వం సహాయం అందజేస్తోందన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాయని,రామన్నపేట మండలంలో మరో మూడు రోజుల్లో ముగుస్తాయని తెలిపారు.ఈ ఏడాది రైతులు రికార్డు స్థాయిలో పంటలు పండించారని, కొనుగోలు చేసిన ధాన్యానికి మూడు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పన్నాల రాఘవరెడ్డి జన్మదిన వేడుకలను సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం కేక్ కట్ చేయించి పన్నాల రాఘవరెడ్డిని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి,చౌగోని శ్రీనివాస్,మాదయాదగిరి, లింగాల వెంకన్న, పన్నాల రాఘవరెడ్డి, సుక్కయ్య, దానయ్య పాల్గొన్నారు.

## సాగర్‌లో పర్యాటక వారసత్వాన్ని అధ్యయనం చేసిన ఐఎఎస్ శిక్షణార్థులు



**ప్రజాపక్షం/నందికొండ:** ప్రముఖ అంతర్జాతీయ పర్యాటక, చారిత్రక కేంద్రం నాగార్జునసాగర్‌ను శుక్రవారం ట్రైనీ ఐఏఎస్ అధికారుల బృందం సందర్శించింది. తెలంగాణ దర్శన్ కార్యక్రమంలో భాగంగా సాగర్‌కు చేరుకున్న అధికారులకు స్థానిక అధికారులు ఘన స్వాగతం పలికారు.మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ పొందుతున్న 2025 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారులు శ్రీకాంత్ రెడ్డి, సాయి శివాని, పారస్ కుమార్ తెలంగాణ రాష్ట్రానికి కేటాయించబడ్డారు. ఈ సందర్భంగా తెలంగాణలోని ప్రముఖ పర్యాటక,సాంసృతిక ప్రదేశాలను అధ్యయనం చేసే కార్యక్రమంలో భాగంగా వారు శుక్రవారం నాగార్జునసాగర్‌ను సందర్శించారు.ఈ బృందానికి మిర్యాలగూడ ఆర్‌డిఓ రమణారెడ్డి స్వాగతం పలికారు.అనంతరం వారు నాగార్జునసాగర్ ప్రధాన ఆనకట్టను సందర్శించి ప్రాజెక్టు విశేషాలను తెలుసుకున్నారు. తర్వాత బుద్ధవనాన్ని సందర్శించి బుద్ధ చరిత వనం, జాతక వనం, ధ్యాన వనం, స్తూప వనం తదితర విభాగాలను పరిశీలించి బౌద్ధ తత్వం, చరిత్రకు సంబంధించిన అంశాలను తెలుసుకున్నారు.వారికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణ విశేషాలు, బుద్ధవనం ప్రాముఖ్యత, పర్యాటక ఆకర్షణలను వివరించారు.ఈ పర్యటనలో పెద్దవూర తహసీల్దార్ కాసిం,ప్రోటోకాల్ అధికారి దండ శ్రీనివాస్ రెడ్డి, నాగార్జునసాగర్ ఎస్ఐ సతీష్,డ్యామ్ జేఈ విజయ్,ఎస్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, ఎస్ఐ రఘు పాల్గొన్నారు.



## లక్కీ డ్రా ద్వారా బెస్ట్ అవెలబుల్ విద్యార్థుల ఎంపిక

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** షెడ్యూల్డ్ కుల ముల విద్యార్థులకు బెస్ట్ అవెయిలబుల్ పథకం కింద వివిధ పాఠశాలల్లో 1వ తరగతి డేస్కాలర్, 5వ తరగతి రెసిడెన్షియల్‌లో ప్రవేశాలకు శుక్రవారం లక్కీ డ్రా నిర్వహించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాల యంలో అడిషనల్ కలెక్టర్ బి. హరిసింగ్ అధ్యక్షతన జరిగిన లక్కీ డ్రా కార్యక్రమంలో 1వ తరగతిలో 89 మంది విద్యార్థులకు, 5వ తరగతిలో 82 మంది విద్యా ర్థులను లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేశారు. జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి కె. దయానంద రాణి, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకే షనల్ ఇనిస్టిట్యూట్ సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ సిహెచ్ పద్మ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## లక్కీ డ్రా ద్వారా విద్యార్థుల ఎంపిక

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** బెస్ట్ అవెలబుల్ పథకం కింద దరఖాస్తు చేసుకున్న గిరిజన విద్యార్థిని విద్యార్థులను లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె. శంకర్ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్ట రేట్ కార్యాలయంలోని మీటింగ్ హాల్‌లో లక్కీ డ్రా కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. 202627 విద్యాసంవత్సరములో బెస్ట్ అవెలబుల్ పథకం కింద 57 సీట్లకు గాను 200 మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. లక్కీ డ్రా పద్ధతిలో పారదర్శకంగా 57 మందిని ఎంపిక చేశామని వివరించారు. ఈ కార్యక్ర మంలో క్వాలిటి కోఆర్డినేటర్ ఈ. హరికృష్ణ, జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయ సిబ్బంది కె. మంగ్తా నాయక్, శాంతికుమార్, అతీక్ అహ్మద్, ప్రియాంక, శివరాజు, నాగరాజు, సైదా, దేవా, లింగ, గిరిజన విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డ్రగ్స్, గంజాయి నిర్మూలించాల్సిందే

**ప్రజాపక్షం/తుంగతుర్తి :** మన సమాజం నుండి డ్రగ్స్, గంజాయిని నిర్మూలించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎస్ఐ క్రాంతి కుమార్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి వినియోగం వల్ల మన పిల్లలు, యువత అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. దీనివల్ల వారి బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారని హెచ్చరించా రు. డ్రగ్స్ నిర్మూలనలో అందరూ భాగస్వామ్యమై పో లీసు వారికి సమాచారం ఇవ్వాలని కోరారు. పోలీసు వాటు, రవాణాపై నిఘా ఉంచామన్నారు. అనంతరం స్థానిక ప్రజలతో డ్రగ్స్ నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు.



## యువత డ్రగ్స్‌కు దూరంతోనే ఉజ్వల భవిష్యత్



**ప్రజాపక్షం/చివ్వెంల :** యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని జిల్లా ఎస్‌పి కె. నరసింహ సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని దురాజు పల్లి గ్రామ సమీపంలో గల ప్రతిష్ట పార్మసీ కళాశా లలో విద్యార్థులకు డ్రగ్స్ నిర్మూలన పట్ల విస్తృత అవ గాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. మన సమాజం నుండి డ్రగ్స్ తరిమివేసి డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. దీనికోసం సంబంధిత ప్రభుత్వ అధికారులు, జిల్లా పోలీస్, జిల్లా యంత్రాంగం అనుక్షణం పని చేస్తుందన్నారు. యువత, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలవైపు సాధన చేయాలన్నారు. కష్టపడే వయస్సులో వ్యసనాలకు అలవాటు పడవద్దన్నారు. చెడుకు దూరంగా ఉండి, మంచి స్నేహితులను, మంచి పుస్తకాలను ఎంచుకో వాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా డ్రగ్స్, గంజాయి విక్రయాలు జరుగుతున్నా, వాటి మూలాలు ఉన్నా వెంటనే పోలీసు వారికి సమాచారం అందించి సహక రించాలన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ రాజశేఖర్, చివ్వెంల ఎస్ఐ మహేష్, కనకరత్నం, బరోసా ఎస్ఐ మౌనిక, షీ టీం ఎస్ఐ నీలిమ, పోలీసు సిబ్బంది, కళాశాల యాజమాన్యం డాక్టర్ రామకృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 20నమెగా లోక్ ఆదాలత్‌ను జయప్రదం చేయాలి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ఈనెల 20న జరిగే మెగాలోక్ ఆదాలత్‌ను జయప్రదం చేయాలని అద నపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ శివరాంప్రసాద్ కోరారు. శుక్రవారం హుజూర్‌నగర్ బార్ అసోసియే షన్ హాల్‌లో న్యాయవాదులతో జరిగిన సమీక్ష సమా వేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాజీమార్గమే రాజమార్గమని, న్యాయవాదులందరూ జిల్లాలోనే ఎక్కువ మొత్తంలో కేసులు హుజూర్‌నగర్ నుండి రాజీ అయ్యే విధంగా సహకరించాలన్నారు. కేసు కోట్లాడితే ఒక్కరే గెలుస్తారని, సమయం, డబ్బు ఆదా అవుతుందని కక్షిదారులకు నచ్చజెప్పి రాజీ చేయా లని కోరారు. సీనియర్ సివిల్ జడ్జి శ్యాంసుందర్ మాట్లాడుతూ న్యాయవాదులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఎక్కువ మొత్తంలో కేసులు రాజీ చేసే విధంగా ప్రయత్నం చేయాలని వారు కోరారు. అదనపు జూనియర్ సివిల్ జడ్జి అయేషాశరీన్ మాట్లా డుతూ మహిళలకు సంబంధించిన అన్ని రకాల కేసు లను కౌన్సిలింగ్ ద్వారా పరిష్కారం అయ్యే విధంగా న్యాయవాదులు కృషి చేయాలని కోరారు. బార్ అసో సియేషన్ ఉపాధ్యక్షులు జక్కుల వీరయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నట్టే సత్యనారాయణ, కుక్కడపు బాలకృష్ణ, కుక్కడపు సైదులు, ఎజిపి బాణోతు సురేష్‌నాయక్, నగేష్‌రా థోడ్, క్రీడల కార్యదర్శి అడవి రాముడు, మౌలాబీ, బుడిగ నరేష్,. నాగుల్‌బాషా, సైదాహుస్సేన్, సుందర్ రాఘవరావు, మీసాల అంజయ్య, శ్రీనునా యక్, శంకర్, మోహన్ పాల్గొన్నారు.

## చదువు పట్ల ఎవ్వరూ అశ్రద్ధ చూపొద్దు



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** ఎమ్మార్పీఎస్ కులస్తులు చదువు పట్ల ఎవరు అశ్రద్ధ చూపవద్దని ఎమ్మార్పీఎస్ నాయకులు బచ్చలకూరి ప్రసాద్, కొత్తపల్లి రవి లు పిలుపునిచ్చారు. శుక్రవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వ ర్యంలో విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజ్యాధికారమే లక్ష్యంగా 40 రోజుల గో టూ విలేజ్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. 32 సంవత్సరాల సుధీర్ఘ పోరాటం తర్వాత, వర్గీకరణ సాధించామని, వర్గీక రణ ఫలాలు అందాలంటే ప్రతి ఒక్కరికి చదువు చాల ముఖ్యమైనదని అన్నారు. చదువు మధ్యలో ఆపేసిన వారిని ప్రోత్సహించి ప్రతి ఒక్కరు స్కూల్‌కు పోయే విధంగా మోటివేషన్ చేయాలన్నారు. జాతి ప్రజలు ఆర్థికంగా ఉద్యోగ పరంగా రాజకీయపరంగా అన్ని విధాలుగా ఎదగాలన్నారు. జూలై 7న జరిగే ఎమ్మా ర్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుర్రి వెంకన్న, కడప వీరస్వామి, ఆలంపల్లి శేఖర్, కొత్త పల్లి పవన్, పిట్ట వెంకటేష్, బచ్చలకూర నాగార్జున, మాచర్ల కనకయ్య, పిట్ట రాజు, మచ్చ వేణు, ఆదాం, గౌతమ్ పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలను అమలు చేయాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** గత శాసనసభ ఎన్నికల సమయంలో గ్రామ పంచాయితీ కార్మికు లకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్య దర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, గ్రామ పంచాయితీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్య క్షుడు, కార్యదర్శి సోమపంగి రాధాకృష్ణ, గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల రవి చంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యా లయం ఎదుట నిర్వహించిన ధర్నాలో వారు మాట్లా డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయితీ వర్కర్స్‌కు కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా మొత్తం గ్రామ పంచాయితీ సిబ్బందిని, పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్, డిపిఓకు వినతిపత్రాన్ని అందజే శారు.ఈ కార్యక్రమంలో నాయకులు బి. స్వరాజ్యం, కరుణాకర్, నర్సయ్య, చిమట నాగరాజు, ఎల్లమ్మ, వెంకన్న, బాబు, శుభాని, హాసన్, రాంబాబు, గుర్వమ్మ, మైసమ్మ పాల్గొన్నారు.



## విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలి

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని మండల విద్యాధికారి నకరికంటి రవి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశా లలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపా ధ్యాయులకు, మధ్యాహ్న భోజన వంట ఏజెన్సీలకు మధ్యాహ్న భోజనంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంట ఏజెన్సీ వారు మెనూ ప్రకారం భోజనం వండి వడ్డించడం రుచిగా, శుచిగా, శుభ్రంగా, వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ చేయాలన్నారు. వంటకు ఉపయోగించే సరుకులు నాణ్య మైన, తాజాగా ఉండే సరుకులు మాత్రమే ఉపయోగించాలని సూచించారు. ప్రతి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల హాజరు నమోదు, మధ్యాహ్న భోజన స్టాక్ రిజిష్టర్, క్వాలిటి మైంటైన్ రిజిష్టర్ ఉపయోగించాలన్నారు. మధ్యాహ్న భోజన బిల్లులు సకాలంలో అన్‌లైన్ చేసి ఎంఈఓ కార్యాలయానికి అందజే యాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి వస్త్రం నాయక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అంజయ్య, రవీం ద్రబాబు, రిసోర్స్ పర్సన్ భద్రారెడ్డి, సిఆర్‌పి వహీదు పాల్గొన్నారు.

## మోదీ నాయకత్వంలో దేశాభివృద్ధి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ప్రధాని నరేంద్ర మోడీ నాయక త్వంలో దేశ అభివృద్ధి, పేదల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే, బిజెపి ఎన్నారై సెల్ రాష్ట్ర కన్వీనర్ శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతా రెడ్డి ఆధ్వ ర్యంలో ప్రధాని మోదీ 12 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ ప్రజల సంక్షేమం, అభివృద్ధిని లక్ష్యంగా పెట్టు కొని కేంద్రం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విజయవం తంగా అమలు చేస్తోందన్నారు. పేదల, రైతులు, మహిళలు, యువత, మధ్య తరగతి కుటుంబాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయ మని తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా లక్షలాది నిరుపేద కుటుంబాలకు గృహాలు అందించగా, జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాలకు స్వచ్ఛమైన తాగునీటి సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

## డీలర్లందరూ అన్ని రకాల ఎరువులను తెప్పించి సమృద్ధిగా ఉంచాలి

**ప్రజాపక్షం/మునగాల:** ఎరువుల డీలర్లందరూ అన్ని రకాల ఎరు వులను తెప్పించి సమృద్ధిగా ఉంచాలని కోదాడ వ్యవసాయ సహాయ సంచాలకురాలు ప్రశాంతి కోరారు. శుక్రవారం మండల వ్యవసా యశాఖ కార్యాలయంలో డీలర్లకు వానాకాలం 2026 సీజన్ సన్న దంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ డీలర్లు ఎరువులను వాటి ఎమ్మార్పీ ధరలకు మాత్రమే అమ్మాలని, ఎలాంటి ఇతర మందలు అంటకట్టకుండా రైతులు కోరిన ఎరువులను ఇవ్వాలని, ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ పై అందరికి అవగాహన ఉండి, యాప్ ప్రారంభమైన తర్వాత యూరి యాను యాప్ నుండి మాత్రమే అమ్మకాలు జరపాలని సూచిం చారు. విత్తన దుకాణాలలోని విత్తనాలను, స్టాక్ రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. మండల వ్యవసాయ అధికారి బి.రాజు, డీలర్లు ప్రసాద్, రాజేష్, రామిరెడ్డి, బసవయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.



# కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాకు కార్మికులు

**ప్రజాపక్షం/నడిగూడెం:** పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని పంచాయతీ కార్మికులు సర్వీసులను క్రమబద్ధీకరించాలని యూనియన్ నాయకులు షేక్ సుబాని అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాకు వెళ్తున్న సందర్భంగా నడిగూడెం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్ 51ని సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారరు. పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిమట నాగరాజు, అల్లీ వీరస్వామి, సూర్యనారాయణ, చాపల వెంకన్న, వెంకటమ్మ, సంపతి, గురవయ్య, శ్రీకాంత్, కమలాకర్, అశోక్, శ్రీను, మల్సూర్, కళ్యాణి పాల్గొన్నారు.

# నూతన ఎంపిఒగా ఆంజనేయులు బాధ్యతలు స్వీకరణ

**ప్రజాపక్షం/నడిగూడెం:** మండల నూతన ఎంపీవోగా టి. ఆంజనేయులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఎంపివో బదిలీపై వెళ్లగా మోతె మండలంలో పునర్‌నియామక ఎంపిడివో పని చేస్తున్న టి.ఆంజనేయులు మండలానికి ఎంపివోగా బదిలీపై వచ్చారు. ఈసందర్భంగా ఎంపిడివో మల్సూర్‌నాయక్, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు.

# డ్రగ్స్, గంజాయిని నిర్మూలించాలి

**ప్రజాపక్షం/ పాలకవీడు:** సమాజం నుండి డ్రగ్స్, గంజాయిని నిర్మూలించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎస్ఐ ఆర్. కోటేష్ కోరారు. శుక్రవారం ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో బాగంగా డ్రగ్స్, గంజాయి నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గంజాయి వినియోగం వల్ల మన పిల్లలు, యువత అనారోగ్యాలకు గురవుతున్నారని, దీని వల్ల బంగారు భవిష్యత్ కోల్పోతున్నామన్నారు. డ్రగ్స్ నిర్మూలనలో ప్రజలందరూ భాగస్వాములై నిర్మూలించాలని కోరారు. పోలీసులు నిత్యం తనిఖీలు నిర్వహిస్తారని, గంజాయి అలవాటు, రవాణాపై నిఘా పెట్టామని అన్నారు. అనంతరం ప్రజలతో డ్రగ్స్ నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : తెలంగాణ రైతు సంఘం అడ్డగూడూరు మండలం సమావేశం రైతు సంఘం మండల అధ్యక్షుడు కామ్రేడ్ బోనుక సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సమావేశమునకు ముఖ్య అతిథులుగా యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ జక్క దయాకర్ రెడ్డి పాల్గొన్నారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకేపీ లో ధాన్యం పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలని తరుగు లేకుండా కొనాలని, యూరియా ఆన్లైన్ లేకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సహాయ కార్యదర్శి కొమురయ్య, భారత కమ్యూనిస్టు పార్టీ అడ్డగూడూరు మండల కార్యదర్శి రేకల శ్రీనివాస్, రైతు సంఘం సభ్యులు నాగిరెడ్డి, నక్క మల్లయ్య, నీలం వెంకన్న, ముక్కేర్ల వెంకటయ్య పాల్గొన్నారు.



# సన్మాన కార్యక్రమం



**ప్రజాపక్షం/రామన్నపేట :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేటలో బీఎస్సీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న మోటె నవీన్ ఇటీవల సైన్య ఉద్యోగాలకు సంబంధించిన పోటీ పరీక్షలో ఉత్తమ ఫలితాల్ని సాధించి అగ్నివీర్ ఉద్యోగానికి ఎంపిక కావడం పట్ల కళాశాల పక్షాన సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం మాట్లాడుతూ కష్టపడితే సాధించనిది ఏమీ లేదని, నవీన్ క్రమశిక్షణగల విద్యార్థిగా, ఎన్సిసి క్యాడెట్ గా ఉండి కఠినమైన శారీరక దారుఢ్య పరీక్షల్ని ఎదుర్కొని అగ్నివీర్ ఉద్యోగానికి ఎంపిక కావడం కళాశాలకు గర్వకారణమని అన్నారు.ఇతర విద్యార్థులు కూడా ఇతనిని స్ఫూర్తిగా తీసుకోవాల్సిన అవసరం ఉందని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి.వెంకటేశ్వరరావు, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ జె.చిన బాబు, ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మీ ,నీలిమ, పరిపాలనాధికారి జి.కరుణాకర్, అధ్యాపకులు డాక్టర్ జి.సునీత, డాక్టర్ తందు కృష్ణ కౌండిన్య, డాక్టర్ సిహెచ్.వెంకట్ గౌడ్, ఎం.అనిత, డాక్టర్ డి.కిషన్, డాక్టర్ పి.బ్రహ్మం, డాక్టర్ ఎం.రవీందర్ రావు, డాక్టర్ రాచమళ్ళ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక చేయూత



**ప్రజాపక్షం/అనంతగిరి:** మండల పరిధిలోని వెంకట్రాంపురం గ్రామానికి చెందిన బుడిగ జంగాల కాలనీ హార్వెస్టర్ డ్రైవర్ పస్తం రాము రెండు రోజుల క్రితం జ్వరంతో బ్రెయిన్ డెడ్ కావడంతో మృతి చెందాడు. దళిత కుటుంబానికి చెందిన రాము మృతి గ్రామంలో విషాదం నింపింది. మృతుడి కుటుంబానికి ఆదుకోవడానికి తోటి హార్వెస్టర్ యూనియన్‌కు చెందిన డ్రైవర్లు, యాజమానులు ముందుకు వచ్చి 35వేల రూపాయలను కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్ట కాలంలో సహచర కుటుంబానికి అండగా నిలవడం మానవత్వానికి నిదర్శనమని గ్రామప్రజలు కొనియాడారు. చిన్న వయసులో తండ్రిని కోల్పోయిన చిన్నారులను వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని దాతలు ఎవరైనా ఉంటే ముందుకు వచ్చి సాయం అందించాలని కోరారు. రాము కుటుంబాన్ని ప్రభుత్వం కూడా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# బస్సు పునరుద్ధరించాలని రోడ్డెక్కిన గ్రామస్తులు



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : పోచంపల్లి నుంచి హైదరాబాద్కు నడిచే ప్రైవేట్ అద్దె బస్సుల కాలపరిమితి ముగియడంతో అధికారులు బస్సు సర్వీసులను నిలిపివేశారు. బస్సు సర్వీసును మళ్ళీ పునరుద్ధరించాలని కోరుతూ ముక్తాపూర్ గ్రామస్తులు శుక్రవారం రోడ్డుపైకి వచ్చి నిరసన వ్యక్తం చేశారు. ప్రతిరోజూ హైదరాబాద్కు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు, ఇతర ప్రయాణికులు ప్రత్యామ్నాయ రవాణా లేక ఇబ్బందులు పడుతున్నారు. గ్రామానికి రావాల్సిన 'నైట్ అవుట్' బస్సు రాకపోవడంతో విద్యార్థులు, యువకులు, వృద్ధులు కలిసి రహదారిపై ధర్నా నిర్వహించారు. అధికారుల దృష్టికి తమ సమస్యను తీసుకెళ్లారు.ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముక్తాపూర్ విద్యార్థులు, వృద్ధులు, యువకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజావ్యతిరేక విధానాలపై బిఆర్ఎస్ సమరం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** నియోజకవర్గ పరిధిలోని యాదాద్రి థర్మల్ పవర్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు శుక్రవారం ప్లాంట్ పరిసరాల్లో నిరసన నిర్వహించడంతో దామరచర్ల ప్రాంతంలో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ఒక ప్రకటనలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మిర్యాలగూడ ప్రాంత ఆస్తులను, ప్రజల హక్కులను ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు వీలుగా కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. రూ.30 వేల కోట్ల నిధులతో నిర్మించిన ఈ ప్లాంట్ ద్వారా ఇక్కడి నిరుద్యోగులకు దక్కాల్సిన శాశ్వత ఉద్యోగ అవకాశాలు ప్రైవేటీకరణ వల్ల పూర్తిగా దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. తమ పిల్లలకు ఉద్యోగాలు వస్తాయనే ఆశతోనే నాడు స్థానిక రైతులు తమ భూములను త్యాగం చేశారని, నేడు వారి ఆశలను కాంగ్రెస్ ప్రభుత్వం అడియాశలు చేస్తోందని ధ్వజమెత్తారు. కోర్టు తీర్పుల ప్రకారం నిర్వాసిత కుటుంబాలలోని ఆడపిల్లలకు ఇవ్వాల్సిన ఉద్యోగాలను కూడా ఇవ్వకుండా పక్కన పెట్టడం ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమన్నారు. పెండింగ్ లో ఉన్న 700 మంది భూనిర్వాసితులకు తక్షణమే ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

# ఎంవిఐ వీరేందర్‌నాయక్‌కు ఘన సన్మానం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ డివిజన్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్‌గా వికారాబాద్ జిల్లా పరిగి నుండి మిర్యాలగూడకు బదిలీపై వచ్చిన బి.వీరేందర్‌నాయక్‌ను బంజారా ఉద్యోగుల సంఘం, బంజారా సంఘం నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం ఎంవీఐ కార్యాలయంలో శాలువ, బంజారా ఉద్యోగుల సంఘం డైరీ అందజేసి ఘనంగా సన్మానించారు. సందర్భంగా బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ మాట్లాడుతూ లైసెన్స్ కోసం వచ్చే వారికి సత్వరం పని అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పిట్నెస్ లేని స్కూల్ బస్సులు, వాహనాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు ఆడావత్ జైత్రం నాయక్, మహేందర్ నాయక్, బంజారా సంఘం నాయకులు సీతారాం నాయక్, మాతృనాయక్, రవీందర్ నాయక్, బన్సీలాల్ తదితరులు పాల్గొన్నారు.



# క్షేత్రస్థాయిలో చేనేత కార్మికుల స్థితిగతులపై అవగాహన

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : యాదాద్రి జిల్లా కలెక్టర్ చౌరవతో టూరిస్ట్ అండ్ ఎకనామిక్ డెవలప్మెంట్ కన్సల్టెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం పోచంపల్లి టూరిజం భవనములో చేనేత కళాకారులతో సమావేశం ఏర్పాటు చేసి పర్యాటక లకు క్షేత్రస్థాయిలో చేనేత కార్మికుల స్థితిగతులపై అవగాహన కల్పించారు. పోచంపల్లికి వివిధ దేశాల నుండి వచ్చే టూరిస్టులకు మన పోచంపల్లి చేనేత పరిశ్రమ గురించి వివరించే ముఖ్య ఉద్దేశ్యంతో నిర్వహించారు. పోచంపల్లి పద్మశాలి చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా చేనేత జిల్లా సహా సంచాలకులు శ్రీనివాస్ టూరిస్టు, ఎకనామిక్ క్రియేటివ్ డెవలప్మెంట్ కన్సల్టెంట్ సాహితీ శ్రీనివాస్, డాక్టర్ జల్వంతి నాయుడు, చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండురంగం, ప్రతినిధులు చేనేత కార్మిక నాయకులు చేనేత కళాకారులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని పోలీసుల ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలనపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సైదిరెడ్డి మాట్లాడుతూ సమాజం నుండి డ్రగ్స్, గంజాయిని నిర్మూలించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. గంజాయి వినియోగం వల్ల పిల్లలు, యువత అనారోగ్యాల బారీన పడుతున్నారని, బంగారు భవిష్యత్‌ను కోల్పోతున్నారని, డ్రగ్స్ నిర్మూలనలో అందరూ భాగస్వామ్యమై పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం స్థానిక ప్రజలతో డ్రగ్స్ నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# జాబ్ మేళాలో నిరుద్యోగులకు అవకాశం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : పోచంపల్లిలోని ధరణి హాలులో శుక్రవారం ఇంద్రియాల గ్రామ మాజీ సర్పంచ్ బండి కృష్ణ గౌడ్ సౌజన్యంతో ఫాక్స్ కాన్ కంపెనీ కొంగరకలాన్ రంగారెడ్డి జిల్లా నందు 500 మందికి ఉద్యోగ అవకాశం కోసం ఆదిత్య ఎంటర్ప్రైజెస్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా ఇంటర్వ్యూ నిర్వహించారు. అధిక సంఖ్యలో నిరుద్యోగులు ఉత్సాహంగా పాల్గొని ఇంటర్వ్యూకు అటెండ్ అయ్యారు. ఈ కార్యాక్రమంలో రేణుక, మచ్చ నరసయ్య, బీమాగోని శ్రీకాంత్, విద్యార్థులు కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రీ ప్రైమరీ టీచర్లు, ఆయా పోస్టులకు 52 దరఖాస్తులు

**ప్రజాపక్షం/నడిగూడెం:** మండలంలోని సిరిపురం ప్రాథమిక పాఠశాల2లో నూతనంగా మంజూరైన ప్రీ ప్రైమరీ తరగతుల నిర్వహణకు గానూ టీచర్ పోస్టుకు 34 మంది, ఆయాకు 18 మంది దరఖాస్తులు చేసుకున్నట్లు మండల విద్యాధికారి వనం సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుల పరిశీలన అనంతరం అభ్యర్థుల ఎంపిక కోసం జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి దరఖాస్తుల వివరాలు అందజేసినట్లు తెలిపారు. త్వరలో అభ్యర్థుల ఎ ంపిక జాబితా ప్రకటించబడుతుందని ఆయన తెలిపారు.



## పిల్లల చేతుల్లో పుస్తకాలు ఉండాలి

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** దేశ భవిష్యత్ కోసం పిల్లల చేతుల్లో ఉండాల్సింది పనిముట్లు కాదు, పుస్తకాలు ఉండాలని బిఆర్ఎస్ నాయకుడు రాపోలు నవీన్‌కుమార్ అన్నారు. ప్రపంచ బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం నేరేడుచర్ల మున్సిపాలిటి పరిధిలోని ఇటుక బట్టిల్లో ఉన్న పిల్లలకు చదువు విలువపై వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారికి విద్య, స్వేచ్ఛ, సురక్షిత బాల్యం అందించడం మనందరి బాధ్యతని పేర్కొన్నారు. పిల్లలు చదువుకుంటేనే వారి భవిష్యత్ బాగుంటుందని అన్నారు. పిల్లల్ని చదివించాలని తల్లిదండ్రులకు సూచనలు చేశారు. పెరుమాళ్ల సతీష్‌కుమార్, షేక్ నాగుల్‌మీరా, ఆరె శ్రీకాంత్, పోలే అనిల్‌కుమార్, రమేష్ పాల్గొన్నారు.

## యువత డ్రగ్స్ చెడు వ్యసనాలకు బానిసలు కావొద్దు



**ప్రజాపక్షం/వేములపల్లి:** యువత డ్రగ్స్ లాంటి వ్యసనాలకు బానిసలై జీవితాన్ని పాడు చేసుకోవద్దని సీఐ కరుణాకర్ అన్నారు.శుక్రవారం మండలంలోని సల్కునూరు గ్రామంలో ఎస్పీ ఆదేశాల మేరకు షీ టీమ్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాల్లోనే కాకుండా పల్లెల్లో కూడా డ్రగ్స్ లాంటి మహమ్మారి దాపురించిందని, దాంతో యువత చెడుదారులు పట్టి జీవితాలను పాడు చేసుకుంటున్నారని తెలిపారు. మహిళలు షీ టీమ్‌ను ఉపయోగించుకొని ఎలా తమను తాము రక్షించుకోవాలో వివరించారు. వీధుల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో )లపై జరుగుతున్న అసాంఘిక చర్యలను 100 నంబర్ ద్వారా,వాట్సాప్ ద్వారా ఎలా ఫిర్యాదు చేయాలో వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నారబోయిన సతీష్, కార్యదర్శి దివ్య,ఏఎస్ఐ ఎన్.ప్రభాకర్,హెడ్ కానిస్టేబుల్ హుస్సేన్, ఉమెన్ పోలీస్ కానిస్టేబుల్స్ రాజేశ్వరి,మధు,ఉప సర్పంచ్ సైదులు,ఫీల్డ్ అసిస్టెంట్ మంచిపాక జనార్ధన్,ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

**ప్రజాపక్షం/గుండాల**; యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వెల్మజాల గ్రామానికి చెందిన ఐలమల్లు, కరింఢ్ల పద్మ, జెర్రిపోతుల అయిలయ్య, కచ్చిగళ్ళ రామనర్సయ్యలు వివిధ కారణాలతో మరణించడం జరిగింది. శుక్రవారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎంఎల్ఏ బీర్ల అయిలయ్య మరణించిన కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ఫీజుల దోపిడీని తక్షణమే అరికట్టాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రాష్ట్రంలో నానాటికీ మితిమీరిపోతున్న ప్రైవేట్ పాఠశాలల అడ్డగోలు ఫీజుల దోపిడీని అరికట్టేందుకు ప్రభుత్వం కఠినమైన చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేస్తూ బీసీ యువజన సంఘం నేతృత్వంలో వినూత్న నిరసన చేపట్టారు. మిర్యాలగూడ పట్టణ కేంద్రంలోని ప్రధాన పోస్ట్ ఆఫీస్ నుండి ముఖ్యమంత్రి కార్యాలయానికి డిమాండ్లతో కూడిన ఉత్తరాలను పంపే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో చదువు అనేది పూర్తిగా ఒక వ్యాపారంగా మారిపోవడంతో పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలు తమ పిల్లలను చదువుకు దూరం చేసుకోవాల్సిన దారుణమైన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షలాది రూపాయలను నిర్దాక్షిణ్యంగా వసూలు చేస్తున్నా విద్యాశాఖ అధికారులు కళ్లుండి కనపడనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. సామాన్యులు తమ పిల్లలను బడికి పంపాలంటే అంత భారీ మొత్తంలో డబ్బులు ఎక్కడి నుండి తీసుకురావాలని ప్రశ్నించారు. సమాజంలో అందరికీ సమానమైన, ఉచిత నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం తక్షణమే ఒక నిర్దిష్టమైన విధానాన్ని ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జక్క నాగేశ్వరరావు, గిరిజన విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు లావూరి రవీందర్ నాయక్, బీసీ యువజన జిల్లా కన్వీనర్ సిద్ధం రాజు, బీసీ జేఏసీ కోకన్వీనర్ దాసరాజు జయరాజ్, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు ఇస్లావత్ సైదానాయక్, మాలమానాడు పట్టణ నాయకులు గంట సుధాకర్, బీసీ యువజన సంఘం పట్టణ నాయకులు మునగాల శైలేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 30 లోపు వడ్డీ లేకుండా ఆస్తిపన్ను చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలి




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని భవనాలు, ఆస్తులు కలిగిన యజమానులు తమ 2026/27 ఆర్థిక సంవత్సరం మొదటి అర్థ సంవత్సరానికి సంబంధించిన పన్నులతో పాటు పాత బకాయిలను ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఈ నెల 30 లోపు చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ నర్రా శ్రీజరెడ్డి కోరారు. శుక్రవారం నాడు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రెవిన్యూ అధికారి జి. జ్ఞానేశ్వరితో కలిసి ఆమె మాట్లాడారు. జూన్ 30 గడువు దాటిన తర్వాత చెల్లించే పన్నులపై వంద రూపాయలకి 2 శాతం చొప్పున భారీ వడ్డీ వసూలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. పట్టణ పరిధిలోని ఆస్తి పన్ను చెల్లింపుదారులకు ఇప్పటికే మున్సిపల్ సిబ్బంది ద్వారా నోటీసులు జారీ చేస్తున్నట్లు వివరించారు. మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 27,468 ఆస్తులు ఉండగా, అందులో 23,148 గృహాలు, 2,114 నివాసేతర భవనాలు, 1,643 మిశ్రమ భవనాలు, 408 రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయ భవనాలు, 155 కేంద్ర ప్రభుత్వ భవనాలు ఉన్నాయని గణాంకాలను వెల్లడించారు.ఈ ఆస్తులన్నింటికీ కలిపి పెనాల్టీతో కలిపి మొత్తం రూ.2534.8 లక్షల ఆస్తి పన్ను డిమాండ్ ఉండగా, ఇప్పటివరకు కేవలం రూ.418.78 లక్షల రూపాయలు మాత్రమే వసూలయ్యాయన్నారు. ప్రస్తుతం ఇంకా రూ.2116.02 లక్షల భారీ బకాయిలు మున్సిపాలిటీకి రావాల్సి ఉందని తెలిపారు. ప్రస్తుత పన్ను వసూళ్ల శాతం కేవలం 16.52 మాత్రమే నమోదయిందని, ఈ వసూళ్ల ప్రగతిని మరింత వేగవంతం చేయడానికి ప్రత్యేక బృందాలతో నోటీసులు పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రజలు చెల్లించే పన్నుల ద్వారానే పట్టణంలో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనులు సాధ్యమవుతాయని, గడువు లోపు పన్నులు చెల్లించి మున్సిపాలిటీ ప్రగతికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.

## ఆధునిక విధానంలో సాగుకు... అవార్డు..

**ప్రజాపక్షం/హాలియా:** ఆధునిక పద్ధతులతో సాగు చేపడుతూ నలుగురికి ఆదర్శంగా నిలుస్తున్న చల్మారెడ్డి గూడెం గ్రామానికి చెందిన కట్టబోయిన రమాదేవికి ప్రొఫసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రత్యేక అవార్డు ఇవ్వడంతో పాటు ఘనంగా సన్మానించారు. శుక్రవారం హైదరాబాదులోని తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం 62వ వ్యవస్థాపక దినోత్సవం నిర్వహించారు.ఇందులో ఆధునిక పద్ధతులతో కూలీల కొరతను అధిగమించి అధిక దిగుబడులు సాధిస్తున్న కంపాసాగర్ వ్యవసాయ కృషి విజ్ఞాన కేంద్రం పరిధిలోని ఇద్దరి రైతులకు ఈ అవార్డులు అందించారు. ఇందులో అనుముల మండలం చలమారెడ్డి గూడెం గ్రామానికి చెందిన కట్టబోయిన రమాదేవి, వెంకన్న అనే రైతులకు వ్యవసాయ సాగులో ఆధునిక పద్ధతులను అవలంబిస్తూ మంచి ఫలితాలు సాధిస్తున్నందున వీరికి ప్రత్యేక అవార్డులు అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హైకోర్టు జస్టిస్ సుదర్శన్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, యూనివర్సిటీ ఉపకులపతి జానయ్య తదితరులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** వానాకాలం సమీపిస్తున్న వేళ సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని వ్యాధులను నివారించేందుకు వైద్యపరంగా సమాయత్తం కావాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లేష్ కోరారు. శుక్రవారం నాడు స్థానిక విలేకరుల సమావేశం సిపిఎం కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు వ్యాధుల పట్ల ముందస్తు కార్యాచరణ తో రంగంలో దిగాలని కోరారు. అదేవిధంగా పట్టణంలో పారిశుధ్య పనులపై ప్రజలకు అవగాహన కలిగించే విధంగా ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని వారు సూచించారు. పట్టణంలో 48 వార్డులలో కొన్ని స్లమ్ ఏరియాలో ఉన్నాయని ఆ ప్రాంతాలలో పేద వర్గాలు ఎక్కువగా నివసిస్తున్నారని అధికారులు అట్టి వార్డులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. సమావేశంలో వీరేపల్లి వెంకటేశ్వర్లు, మల్లు గౌతమ్‌రెడ్డి, భావండ్ల పాండు, ముత్యాల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



## నందిపాడు ఫామ్‌లో సబ్సిడీ జీలుగ విత్తనాల పంపిణీ

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** వర్షాకాలం వ్యవసాయ పనులు ముమ్మరం కానున్న నేపథ్యంలో మిర్యాలగూడ మండలం నందిపాడు ప్రభుత్వ విత్తనాభివృద్ధి సంస్థ (టీజీఎస్ఎస్డీసీ) కేంద్రంలో 50 శాతం సబ్సిడీపై జీలుగ విత్తనాలను పంపిణీ చేయడానికి సర్వం సిద్ధం చేసినట్లు సంస్థ జిల్లా మేనేజర్ చేపూరి కృష్ణవేణి తెలిపారు. శుక్రవారం మండల వ్యవసాయ అధికారి ఎం. ఋష్యేంద్రమణితో కలిసి పంపిణీ కేంద్రాలను పరిశీలించిన అనంతరం వివరాలు వెల్లడించారు. డివిజన్ లోని రైతాంగం ఆలస్యం చేయకుండా వచ్చే సోమవారం నుండే నందిపాడు కేంద్రానికి వచ్చి తమకు కావలసిన విత్తనాలను తక్కువ ధరకే కొనుగోలు చేయవచ్చన్నారు. మార్కెట్ ధర రూ.4,905లు ఉన్న 30 కిలోల విత్తన సంచిని ప్రత్యేక సబ్సిడీ కింద రూ.2,452.50 లకే అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ఉన్నారు.

### రైతులకు అందుబాటులో జీలుగ విత్తనాలు

**ప్రజాపక్షం/చండూరుః** చండూరులోని రైతు సేవా సహకార సంఘంలో రైతులకు కావలసిన జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి మల్లేశం తెలిపారు. మండలంలోని రైతులకు వానాకాలం సీజన్‌లో జీలుగ విత్తనాలను 50శాతం సబ్సిడితో పంపిణీ చేయుటకు సిద్దంగా ఉన్నాయని అన్నారు. 30కేజీల జీలుగ విత్తనాల బస్తాకు 50శాతం సబ్సిడీ పోగ రైతు వాటాగా 2452.50 రూపాయలు చెల్లించి పొందాలని అన్నారు. జీలుగ విత్తనాలు కావసిన రైతులు పట్టాదారు పాస్ పుస్తకం జీరాక్స్, రైతు ఆధార్ కార్డు జీరాక్స్ ,తోపాటు ధరఖాస్తు ఫారం నింపి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని మండల వ్యవసాయ అధికారి మల్లేశం రైతులకు సూచించారు.

## రాకపోకలకు అంతరాయం కలగకుండా మరమ్మతులు



**ప్రజాపక్షం/హాలియా:** హాలియా మున్సిపాలిటీలో గురువారం రాత్రి కురిసిన వర్షానికి జాతీయ రహదారిపై ఉన్న గుంతల్లో నీరు చేరడంతో రాకపోకలకు తీవ్రతరాయం ఏర్పడండి. దీనిని గమనించిన ఒకటో వార్డు కౌన్సిలర్ మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్ శుక్రవారం నాడు జెసిబి సాయంతో గుంతలు ఏర్పడిన నీటిని తొలగించి రాకపోకలకు అంతరాయం లేకుండా మరమతులు చేయించారు. జాతీయ రహదారి వెంట గుంతలు ఏర్పడి రాకపోకలకు తీవ్ర అంతరాయం నెలకొంది. దీంతోపాటు గురువారం రాత్రి కురిసిన వర్షంతో ఈ గుంతలు నీటితో నిండి రాకపోకలకు ప్రమాదంగా మారాయి. ఇక్కడ గుంతలు ఉన్న సంగతి గుర్తించని వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రమాదాలకు కారణం అవుతున్న ఈ గుంతలను పూడ్చేందుకు శుక్రవారం మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ తన సిబ్బందితో కలిసి గుంతలు నిండిన నీటిని తొలగించి జెసిబి సాయంతో తాత్కాలిక మరమ్మతులు చేపట్టి రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా పనులు చేపట్టారు.

## ఆర్యవైశ్య విద్యా కమిటీ చైర్‌పర్సన్‌గా పందిరి గీత

**ప్రజాపక్షం/చిట్యాలః** రాష్ట్ర ఆర్య వైశ్య విద్యా కమిటి చైర్‌పర్సన్‌గా నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ పందిరి గీతను నియమించారు. హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభలో ఆమె పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. ఆమె చేత మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ ప్రమాణ స్వీకారం చేయించారు. గతంలో మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలిగా కూడా పనిచేశారు. పదవీ స్వీకారం చేపట్టిన గీతకు పలువురు అభినందనలు తెలియజేశారు.



## పాఠశాల గదిపై కూలిన భారీ వృక్షం

**ప్రజాపక్షం/నకిరేకల్** : నకిరేకల్ మండలంలోని చందంపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల లో గురువారం సాయంత్రం కురిసిన వర్షం, బలమైన గాలులకు ఆవరణలోని భారీ చెట్టు ఓ తరగతి గదిపై కూలింది. ఘటన సమయంలో పాఠశాలలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఉదయం గ్రామ సర్పంచ్ మాచర్ల చంద్రకళ యాదగిరి గ్రామ పంచాయతీ సిబ్బంది వచ్చి చెట్టును తొలగించారు. సోమవారం నుండి పాఠశాల పునః ప్రారంభం కానున్న నేపథ్యంలో తక్షణమే చెట్టు శిధిలాలను తొలగించి పాఠశాల ఆవరణ శుభ్రం చేయించారు.

## రూ.5లక్షల విరాళం



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న కనకదుర్గ అమ్మవారి దేవాలయానికి మాజీ సర్పంచ్ కీత జ్యోతి రామారావు ఐదు లక్షల రూపాయల విరాళాన్ని శుక్రవారం అందజేశారు. గ్రామంలో నూతనంగా కనకదుర్గ దేవాలయాన్ని గ్రామస్తుల సహకారంతో నిర్మాణం చేపట్టారు. ఆలయ నిర్మాణ కోసం లక్ష రూపాయలు, అమ్మవారి విగ్రహానికి బంగారు ఆభరణాల కోసం నాలుగు లక్షల రూపాయలు విరాళంగా అందజేస్తున్నట్లు వారు తెలిపారు. కీత కోటయ్య కనకమ్మ కుమారులు కీతరామారావు జ్యోతి, మనువడు కీత నాగేశ్వరరావు సునిత, వారి కుమారుడు గౌతమ్ ఆదిత్య, ఈశ్వరచంద్ర, విధాత్రి విక్రమ్ ఆధ్వర్యంలో ఈ విరాళాన్ని అందించినట్లు శివాలయ కమిటి చైర్మన్ రాయప్రోలు శ్రీరామయ్య శర్మ తెలిపారు.

## విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/కోదాడ రూరల్** : మండలంలోని ద్వారకుంట గ్రామ సమీపంలోని నెమలిపురి గ్రామానికి విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో దానిని పునరుద్ధరించేందుకు విద్యుత్ అధికారుల సూచనల మేరకు వారితో కలిసి స్తంభం ఎక్కిన ఓ వ్యక్తి విద్యుత్ ఘాతంతో మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రెడ్డబోయిన గోపి (20) అనే యువకుడు గ్రామంలో మీటర్ రీడర్‌గా పనిచేస్తూనే, లైన్‌మెన్‌కు అసిస్టెంట్‌గా విధుల్లో సహాయపడుతుండేవాడు. ఈ క్రమంలోనే నెమలిపురిలో కరెంటు సరఫరాలో అంతరాయం కలగడంతో సమస్యను సరిచేయడానికి గోపి కరెంట్ పోల్ ఎక్కాడు. అయితే ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురవ్వడంతో స్తంభంపైనే అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు తల్లిదండ్రులకు ఒక్కడే కుమారుడు కావడంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** 90 రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అటవీ శాఖ సహకారంతో క్లీన్ హోమ్ గ్రీన్ హోమ్ ప్రోగ్రాం ఆర్గనైజర్ ఆదిమల్ల మణిరాజు ఆధ్వర్యంలో గురువారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ వెంకటేష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలని పట్టణ ప్రజలను కోరారు.ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వీరేంద్ర బాబు మాట్లాడుతూ ఈ వానాకాలం సీజన్‌లో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదిమల్ల మణిరాజు చేసిన సేవలను,స్నేక్ క్యాచర్ దిగ్నేష్ సేవలను అధికారులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అసిమ్,డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రవీందర్, సెక్షన్ ఆఫీసర్లు మల్లేష్, ఎల్లేష్, బీట్ ఆఫీసర్లు సౌజన్య, భవాని, శిరీష, రజిత, అస్రఫ్, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తిని భాస్కర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి రేణికుంట్ల రాజశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్‌సీటీఈ నిబంధనలకు అనుగుణంగా 2025 సెప్టెంబర్‌లో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని తెలిపారు. దీంతో ఆందోళన చెందిన సర్వీస్ ఉపాధ్యాయులు 65 రివ్యూ పిటిషన్లు వేయగా, నిబంధనల ఆధారంగా సుప్రీంకోర్టు ఆ రివ్యూలను కొట్టివేసి 2028 ఆగస్టు 31లోపు ఇన్ సర్వీస్ టీచర్లకు చివరి అవకాశంగా తీర్పు ఇచ్చిందన్నారు. దీని ప్రకారం సర్వీస్ రిమూవ్ చేసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.తెలంగాణలో 30,000 మంది ఉపాధ్యాయులు టెట్ పాస్ కావాల్సిన అవసరం ఉందని, ఇటీవల ప్రత్యేకంగా 2 సార్లు టెట్ నిర్వహిస్తామన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం కాస్త ఊరట మాత్రమేనని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ఇరుగు శ్రీరాం,రాష్ట్ర వెబ్ కన్వీనర్ కంచనపల్లి విజయ్‌కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు దోటి కిషన్ ప్రసాద్,జిల్లా కోశాధికారి నంద్యాల నర్సిరెడ్డి,మిర్యాల మురళి,కార్యదర్శి నిమ్మనగోటి రామకృష్ణ పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు శేఖర్ గౌడ్ నేత్రదానం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** మరణానంతరం కూడా నలుగురికి వెలుగునిచ్చే నేత్రదానం మరోసారి మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ చారిటబుల్ ట్రస్ట్ ఐ డొనేషన్ సెంటర్ ఆధ్వర్యంలో 398వ నేత్రదాన సేకరణ విజయవంతంగా నిర్వహించబడింది.సీనియర్ జర్నలిస్టు పాలకూరి శేఖర్ గౌడ్ శుక్రవారం ఉదయం హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో కన్నుమూశారు.అనంతరం ఆయన పార్థివదేహాన్ని స్వగ్రామమైన అన్నేపర్తికి తీసుకువచ్చారు.కుటుంబ సభ్యుల సమ్మతితో మధ్యాహ్నం నేత్రదానం నిర్వహించి, ఆయన కళ్లను సేకరించారు.ఐబీసీ ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్,లయన్స్ క్లబ్ అవయవదాన కమిటీ సభ్యులు ఏచూరి భాస్కర్,శైలజల చొరవతో కుటుంబ సభ్యులు ఈనిర్ణయం తీసుకోవడం అభినందనీయమని ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు.ఐ డొనేషన్ సెంటర్ మేనేజర్ డాక్టర్ పుల్లారావు, డాక్టర్ అనితారాణి మాట్లాడుతూ ఇప్పటివరకు 398 నేత్రదానాల ద్వారా 790 కార్నియాలను సేకరించామని తెలిపారు. వీటి ద్వారా వందలాది మంది కార్నియా అంధులకు చూపు ప్రసాదించే అవకాశం కలిగిందన్నారు. ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హరనాథ్ కడిమి,కోఆర్డినేటర్ చంద్రశేఖర్ చిరునోముల ఉన్నారు.

## 5కే రన్‌తో ఫిట్‌నెస్‌పై ఎస్‌పిఎఫ్ అవగాహన



**ప్రజాపక్షం/నందికొండ:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక యాక్షన్ 99 కార్యక్రమంలో భాగంగా నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ ప్రత్యేక రక్షణ దళం ఎస్‌పీఎఫ్ యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం 5కే రన్‌ను నిర్వహించినట్లు అసిస్టెంట్ కమాండెంట్ బి.రాజు తెలిపారు.ఎస్‌పీఎఫ్ డైరెక్టర్ జనరల్ స్వాతి లక్రా, జోన్ డీఐజీ మాధవరావు సూచనల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పైలాన్ కాలనీలోని పిల్లర్ ప్రాంతం నుంచి డౌన్ పార్క్ వరకు సుమారు ఐదు కిలోమీటర్ల మేర పరుగుపందెం నిర్వహించారు. 5కే రన్ అనంతరం సిబ్బందితో యోగాసనాలు, శారీరక వ్యాయామాలు నిర్వహించి ఫిట్‌నెస్ ప్రాముఖ్యతను వివరించారు.ఈకార్యక్రమంలో ఎస్‌పీఎఫ్ సాగర్ డ్యామ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, జెన్‌కో ఎస్‌పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ ప్రతాప్ నాయక్,ఎస్ఐలు వెంకటేశ్వర్లు, రఘు,ఏఎస్ఐలు అహ్మద్,యూసుఫ్, పుల్లయ్య,రవీందర్‌తో పాటు జెన్‌కో, సాగర్ డ్యామ్ ఎస్‌పీఎఫ్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## జర్నలిస్టు ద్వయాన్ని అభినందించిన వేముల

**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణానికి చెందిన ఇరువురు జర్నలిస్టులను నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం శుక్రవారం అభినందించారు. ఇటీవల నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో జరిగిన టియుడబ్ల్యూజె(ఐజెయు) జిల్లా మహాసభలో పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టులు ఏళ్ళ బయ్యన్న జిల్లా ఉపాధ్యక్షుడిగా, పెద్ది నరేందర్ జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వీరివురిని తన క్యాంపు కార్యాలయంలో శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. అనేక సంవత్సరాలుగా జర్నలిస్టు వృత్తిలో ఉంటూ సమాజానికి సేవలు అందిస్తున్న వీరు భవిష్యత్తులో మరింత సేవలను అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నియోజకవర్గ అధ్యక్షులు చెరుకు సతీష్, మండల అధ్యక్ష, కార్యదర్శులు మెండె వెంకన్న, పోకల కరుణాకర్, కోశాధికారి చెరుపల్లి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అరకొరగా మిషన్ భగీరథ నీళ్లు...

**ప్రజాపక్షం/చందంపేట**; నల్గొండ జిల్లా చందంపేట మండలం గన్నెర్లపల్లి గ్రామ పరిధిలోని ధర్మ తండాలో మిషన్ భగీరథ నీరు అరకొరగా వస్తుండడంతో మంచి నీటి కోసం మహిళలు బిందెలు తీసుకొని ఊరు చివరకు వెళ్ళి మంచినీటిని తీసుకువస్తున్న పరిస్థితి నెలకొంది. మిషన్ భగీరథ నీరు రెండు మూడు రోజులకు ఒక సారి వస్తే గ్రామంలోని ట్యాంక్ వద్దకు వెళ్లి తెచ్చుకోవాల్సి వస్తుందని, మంచి నీటి సమస్యపై అధికారులకు, గ్రామ పెద్దలకు చెప్పిన పట్టించుకోవడం లేదని మహిళలు వాపోతున్నారు. గతంలో గ్రామంలో ప్రతి రోజు మిషన్ భగీరథ నీరు వచ్చేవని గడిచిన నెల రోజుల నుండి మంచి నీరు సరిగ్గా రాకపోవడంతో ఊరు బయటనుండి బిందెలతో మోసుకోవాల్సి వస్తుందని మహిళలు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో రోజు మిషన్ భగీరథ నీళ్లు వచ్చే విధంగా చర్యలు తీసుకొన సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని గ్రామ మహిళలు కోరుతున్నారు.

## దుబ్బాక నరసింహారెడ్డి జన్మదినం



**ప్రజాపక్షం/నలగొండ టౌన్:** కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దుబ్బాక నరసింహ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం నల్లగొండలోని ఆయన క్యాంపు కార్యాలయంలో దుబ్బాక యువసేన ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు లైన్స్ క్లబ్ సభ్యులతో కలిసి ఆల్పాహారం వితరణ చేశారు. అదేవిధంగా పట్టణంలో ఉన్నటువంటి నిర్మల అనాధ మానసిక వికలాంగుల ఆశ్రమంలో అన్నదానం, ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ జిల్లపల్లి పరమేష్,ఆదిమల్ల శంకర్ ముంతాజ్ అలీ,సుంకిరెడ్డి వెంకటరెడ్డి చర్లపల్లి గౌతం,పగిళ్ల శివ జహంగీర్, మర్రి మదన్ పగి ళ్ల రాజు,బెల్లంకొండ సురేష్,ఆకటి సైదులు,మండలి శంకర్ మనిమద్దే పరమేష్,సందీప్ బాలకృష్ణ,మంజునాథ్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## భుజంగరావు సేవలు అభినందనీయం



**ప్రజాపక్షం/రామన్నపేట** : రామన్నపేట మండల కేంద్రంలో ఉన్న ఆయుర్వేదిక్ వైద్యశాలలో 8 సంవత్సరాలు వై.భుజంగారావు మం డల ప్రజలకు ఉత్తమ సేవలు అందించి మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించారు. ఉద్యోగులకు బదిలీలు సాధారణం. ఉద్యోగ బదిలీ రీత్యా నల్లగొండ ఆయుర్వేదిక్ వైద్యశాలకు ట్రాన్స్‌ఫర్ అయ్యారు. అనంతరం ఆయన వీడ్కోలు సమావేశంలో రామన్నపేట రిపోర్టర్ నోముల శంకర్ పాల్గొని సన్మానించి ఆయన యొక్క సేవలను గుర్తుకు చేసుకున్నారు.